క్లుప్తంగా

ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే నాని


లూథరన్ చర్చిలో ఎమ్మెల్యే నాని

ఏలూరు టౌన్: పేదలకు మేలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మరోసారి విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ ఏలూరు నగరంలోని పలు చర్చిల్లో ఎమ్మెల్యే ఆళ్ల నాని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. పాస్టర్లు ఎమ్మెల్యే నానికి దైవ ఆశీర్వాదాలు పొందుకోవాలని కోరుతూ ప్రార్థించారు. అమీనాపేట పోలీస్‌లైన్‌లోని లూథరన్ చర్చి, జంగారెడ్డిగూడెం రోడ్డులోని పెనూయేల్ చర్చిలో ఆదివారం ప్రత్యేక ప్రార్థనల్లో నాని పాల్గొన్నారు. సీఎం జగన్ ప్రభుత్వం మరోసారి ఎన్నిక కావాలని ప్రార్థించారు. కార్యక్రమాల్లో నగర కోఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు, పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకపెయ్యి సుధీర్‌బాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మున్నుల జాన్‌గురునాథ్, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు తదితరులు ఉన్నారు.

ఎంపీ సునీల్ కుమార్ ప్రార్థనలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ ఆదివారం స్థానిక శాంతి నగర్‌లోని మన్నా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బిషప్ ఎలీషా రాజు, పాస్టర్ ఎం జ్యోతిరాజు ఏసుప్రభువును స్తుతిస్తూ ప్రార్థనలు నిర్వహించారు. ఎన్నికల్లో సునీల్ కుమార్ విజయం సాధించాలని, మంచి చేసే వాళ్లకి మంచే జరుగుతుందని బిషప్ ఎలీషా రాజు ఆశీర్వదించారు.

సంస్కృత పాఠశాల కార్యవర్గం ఎన్నిక

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నగరంలోని శ్రీ కాంచి కామకోటి పీఠ హేలాపురి సంస్కృత వేద స్మార్త ప్రయోగ పాఠశాల నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం రాత్రి ఆదర వెంకట రమణ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం ఆ పాఠశాల ప్రతినిధులు ఒక ప్రకటన విడుదల చేశారు. అధ్యక్షుడిగా బీకేఎస్ఆర్ అయ్యంగార్, కార్యదర్శిగా సీతంరాజు సుబ్రహ్మణ్య చక్రధర్, ఉపాధ్యక్షులుగా తూములూరి విశ్వనాథ శాస్త్రి, తమ్మెర రామారావు, బొద్దనపల్లి వెంకట సుబ్రహ్మణ్యేశ్వర రావు, గుండు వల్లీశ్వర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జోస్యుల వేంకట సూర్య జయేంద్ర శర్మ, సంయుక్త కార్యదర్శులుగా కందుకూరి రవికుమార్ శర్మ, వెంపటి శ్రీరామ రవికుమార్ శర్మ, మద్దాలి భాస్కర శ్రీనివాస నాగరాజు, పాలంకి దుర్గా ప్రభాకర శర్మ, హరి గోపాల్ లునాని, ద్రోణంరాజు వెంకట రమణ, వెంపరాల బాల సూర్య సుబ్రహ్మణ్య శాస్త్రి, సముద్రాల వేదాన్తాచార్యులు, తురగా రామకృష్ణ, మద్దూరి వెంకట సత్యనారాయణ, కలువలపల్లి శ్రీరామచంద్ర శర్మ ఎన్నికయ్యారని పేర్కొన్నారు. గౌరవ అధ్యక్షుడిలుగా అంబికా రాజా, ఈదర వెంకట రమణప్రసాద్, పాఠశాల మేనేజర్‌గా బుద్ధిరాజు రాధాకృష్ణకాంత్ ఎన్నికయ్యారని తెలిపారు.

జన్మభూమి కమిటీల పేరుతో దోపిడీ

- ప్రజలకు మేలు చేయని చంద్రబాబు
- 2వ డివిజన్ సభలో ఎమ్మెల్యే నాని


2వ డివిజన్ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాని, చిత్రంలో నూర్జహాన్


2వ డివిజన్ సభకు హాజరైన ప్రజలు

ఏలూరు టౌన్: చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో సామాన్య ప్రజలను దోచుకుతిన్నారని, 2014 నుంచీ 2019 వరకు చంద్రబాబు రాష్ట్రంలో ప్రజలకు చేసిన ఒక్క మంచి పనినీ లేదని ఏలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని విమర్శించారు. ఏలూరు వన్‌టౌన్ 2వ డివిజన్‌లో ఆదివారం రాత్రి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి విజయాన్ని అందించాలని కోరారు. అనంతరం దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, డివిజన్ కార్పొరేటర్ జున్నూరు కనకనరసింహారావు ప్రచారంలో ఉన్నారు. వన్‌టౌన్ గొలుసుల పంజా సెంటర్ జైనుల మందిరం వద్ద కమ్యూనిటీ హాలులో కోఆప్షన్ సభ్యులు నీతా జైన్, విజయకుమార్ జైన్ ఆధ్వర్యంలో జైనుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే నానిని సాదరంగా ఆహ్వానిస్తూ, వారంతా ఘనంగా సత్కరించారు.

ఆశీర్వదించండి

ఏలూరు 2వ డివిజన్‌లో ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ఏలూరు ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఏలూరులో 90 వేల కుటుంబాలు ఉంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఈ ఐదేళ్ల కాలంలో 70 వేల కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించిందని, ఏ ప్రభుత్వంలో మేలు జరిగిందో ప్రజలే ఆలోచించి ఓట్లు వేస్తారని చెప్పారు. గతంలో చంద్రబాబు ఎందుకు సంక్షేమ పథకాలు ఇవ్వలేకపోయారో చెప్పగలరా అని ప్రశ్నించారు. పేదలకు మంచి జరుగుతుంటే ఇదే టీడీపీ నేతలు అడ్డుకున్నారని గుర్తు చేశారు. విద్య, వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు జరిగాయని, అవన్నీ ప్రజలు గమనించాలని కోరారు. టీడీపీ ప్రభుత్వంలో ఏలూరులో అభివృద్ధి ఏమి జరిగిందో చెప్పాలని అన్నారు. ఈ ప్రచారంలో ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, పార్టీ క్లస్టర్-3 అధ్యక్షుడు మంచెం మైబాబు, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, సుధీర్‌బాబు, పార్టీ నాయకులు నౌడగాని శ్రీనివాస్, పల్లి శ్రీను, లావేటి రామాంజనేయులు, షేక్ బడే సాహెబ్ తదితరులు ఉన్నారు.

ఏలూరులో ఎగిరేది వైఎస్సార్ సీపీ జెండానే

ఏలూరు టౌన్: ఏలూరు నియోజకవర్గంలో మరోసారి వైఎస్సార్ సీపీ జెండా ఎగరటం ఖాయమనీ, ఆళ్ల నాని విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని ఏలూరు నగర డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాసరావు అన్నారు. ఎమ్మెల్యే ఆళ్ల నాని, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ విజయాన్ని ఆకాంక్షిస్తూ పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి విజయాన్ని అందించాలని ఓటర్లను అభ్యర్థించారు.

- 35వ డివిజన్‌లో ఈదుపల్లివారి వీధి, గూనాపువారి వీధి, ఉడవలవారి వీధి, విమలాదేవి స్కూల్ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాసరావు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. నాయకులు కాగని అచ్చిబాబు, గేదెల సూర్యానారాయణ, కొత్తల చంద్రశేఖర్, బంకూరు వీరబాబు, రౌతు రామకృష్ణ, శెట్టి వెంకటేశ్వరరావు, గెద్దా రాఘవరావు, సామంతుల రామారావు, కత్తిరి వెంకటేశ్వరరావు, ఆరంగి రంగారావు తదితరులు ఉన్నారు.
- 42వ డివిజన్‌లో కార్పొరేటర్ అర్జి సత్యావతి, పార్టీ నాయకులు అర్జి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యే నాని హయాంలో నగరంలో పేదలకు చేకూరిన మేలు, అభివృద్ధిని వివరించారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని కోరారు. పాల బలరాం, సామంతుల ప్రకాష్, సిగిరెడ్డి రాజేష్, బొమ్మి ప్రసన్న, సత్యరాణి, ప్రమీళ, కోళ్ల రాము, చింతల లోకేష్, సత్యనారాయణ, గొంతిన రామకృష్ణ తదితరులు ఉన్నారు.
- వన్‌టౌన్ 16వ డివిజన్‌లో కార్పొరేటర్ జిజ్జువరపు విజయనిర్మల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాని, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌ల విజయం కోరుతూ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కరోనా వంటి కష్టకాలంలో ప్రజలను ఆదుకున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలను కోరారు.
- 6వ డివిజన్‌లో ఎన్‌పీ రాజు కాలనీలో నేను సిద్ధం .. మా డివిజన్ సిద్ధం అంటూ వైఎస్సార్ సీపీ క్లస్టర్-1 అధ్యక్షుడు సుంకర చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. పేద వర్గాలకు మంచి జరగాలంటే సీఎం జగన్‌కి మద్దతుగా నిలవాలని కోరారు. అవినీతికి తావులేకుండా ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదే అన్నారు.


35వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాస్


42వ డివిజన్‌లో సంక్షేమ పథకాలను వివరిస్తున్న కార్పొరేటర్ అర్జి సత్యవతి


16వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ జజ్జువరపు విజయనిర్మల


6వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న పార్టీ క్లస్టర్-1 అధ్యక్షుడు సుంకర చంద్రశేఖర్

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక వంగాయగూడెం ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించడం, లైన్ల మరమ్మతుల నిమిత్తం సోమవారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈపీడీసీఎల్ ఏలూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జేపీబీ నటరాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. పడమర వీధి, పాత బస్టాండ్, వసంత మహల్ సెంటర్, రామకృష్ణాపురం, గ్రీన్ సిటీ, హనుమాన్ నగర్, గొల్లాయ గూడెం, గులాబి తోట, నెహ్రూ కాలనీ, కొబ్బరి తోట, వంగాయ గూడెం పరిసర ప్రాంతాల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ ఉండదని పేర్కొన్నారు.

అంజుమన్ సంస్థ సేవలు అభినందనీయం


చిన్నారులను ఆశీర్వదిస్తున్న ఎస్ఎంఆర్ పెదబాబు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): అంజుమన్ సంస్థ సేవలు అభినందనీయమని ఏలూరు నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు అన్నారు. చిన్నారులకు అంజుమన్ సంస్థ ద్వారా ప్రతి ఏటా నిర్వహించే సున్తీ కార్యక్రమంలో భాగంగా స్థానిక అంజుమన్ హాల్లో ఆదివారం ఏర్పాటుచేసిన సున్తీ కార్యక్రమానికి పెదబాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉభయగోదావరి జిల్లాలో ఈ ఏడాది సుమారు 350 మంది పేద ముస్లిం పిల్లలకు సున్తీ కార్యక్రమాలు నిర్వహించారన్నారు. సున్తీ చేయించుకున్న పిల్లలకు రొట్టి, పాలుతో పాటు మూడు రోజులకు సరిపడా మందులు వారి తల్లిదండ్రులకు భోజన సదుపాయాలు కల్పించడం ప్రశంసనీయమన్నారు. ప్రెసిడెంట్ సులేమాన్ మాట్లాడుతూ కొత్త కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ సంవత్సరం కర్బల మైదానంలో రంజాన్ పండుగ కార్యక్రమాలు, సున్తీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామన్నారు. కార్యక్రమంలో అమీర్‌జాని, ఇగ్బాల్, వలి, అస్లాం, జహుల్, సిరాజ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

పీడిత ప్రజల ఉద్యమ నిర్మాత కారల్ మార్క్స్


కారల్ మార్క్స్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): కారల్ మార్క్స్ పెట్టుబడిదారీ సమాజానికి వ్యతిరేకంగా పీడిత వర్గానికి అండగా రూపొందించిన సిద్ధాంతం యావత్ ప్రపంచానికి మార్గదర్శకమని సీపీఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు. స్థానిక పవరుపేటలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో కారల్ మార్క్స్ 206వ జయంతి కార్యక్రమం ఆదివారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.కిషోర్ అధ్యక్షతన నిర్వహించారు. కారల్ మార్క్స్ చిత్రపటానికి రవి పూలమాలవేసి నివాళులర్పించారు. మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు, పీడిత ప్రజల ఉద్యమ నిర్మాత కార్ల్ మార్క్స్ అని కొనియాడారు. నాయకులు బి.జగన్నాథరావు, కోటేశ్వరరావు, ఎం ఇస్సాక్, ఎస్ఎస్ రమేష్, వీవీఎస్ ప్రసాద్, కట్టా సత్యనారాయణ, ఎం సత్యం తదితరులు పాల్గొన్నారు.

సాఫీగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్


సీఆర్ఆర్ మహిళా కళాశాలలో ఓటుహక్కును వినియోగించుకుంటున్న ఉద్యోగులు

ఏలూరు(మెట్రో): ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్‌ను విజయవంతంగా సాగిందని ఏలూరు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి ఎం ముక్కంటి తెలిపారు. ఏలూరులో ఆదివారం సాయంత్రం 5 గంటల వరకు 1705 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నట్టు చెప్పారు. శనివారం 943 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోగా, ఇందులో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన 780 మంది, ఇతర అసెంబ్లీ నియోజకవర్గాల వారు ఉన్నట్టు తెలిపారు. ఆదివారం పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకొన్న 762 మందిలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన 595 మంది, ఇతర నియోజకవర్గాలకు చెందిన వారు ఉన్నారని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌కు 8 కౌంటర్లు ఏర్పాటు చేయగా, వీటిలో ఏలూరు నియోజకవర్గానికి 5, జిల్లాలోని మిగిలిన 6 నియోజకవర్గాలకు 1, ఇతర జిల్లాలకు సంబంధించి 2 కౌంటర్లు ఉన్నట్టు తెలిపారు. హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసి ప్రతి డెస్క్‌కు ఆరుగురు సిబ్బందిని నియమించామన్నారు. తాగునీరు సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు.

దెందులూరు నియోజకవర్గానికి సంబంధించి..

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఎన్నికల విధులో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ప్రశాంత వాతావరణంలో తమ ఓటుహక్కు వినియోగించుకున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్, దెందులూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బి.లావణ్యవేణి తెలిపారు. దెందులూరు నియోజకవర్గానికి సంబంధించి వట్లూరుని సీఆర్ఆర్ మహిళా కళాశాల ఫెసిలిటేషన్ సెంటర్‌లో శనివారం 823 మంది, ఆదివారం 522 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారని చెప్పారు. దెందులూరు నియోజకవర్గంలో 2,321 మంది ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది, అత్యవసర శాఖల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామన్నారు. హోమ్ ఓటింగ్‌కు సంబంధించి 95 మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నారని తెలిపారు.

జగన్‌తోనే పథకాల కొనసాగింపు


కరపత్రం విడుదల చేసిన ఎమ్మెల్యే ఆళ్ల నాని

ఏలూరు (టూటౌన్): 'జగన్ గెలుపే బడుగు బలహీన వర్గాల సంక్షేమ పథకాల అమలు' అని దళిత సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జిజ్జువరపు రవిప్రకాష్ అన్నారు. స్థానిక శ్రీరామ్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 2024 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ దళిత సేన మద్దతుతో ముద్రించిన కరపత్రాన్ని ఎమ్మెల్యే ఆళ్ల నాని ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా రవిప్రకాష్ మాట్లాడుతూ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని ఎందుకు చేయాలో వివరిస్తూ కరపత్రం ముద్రించామన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, అభివృద్ధిని వివరించామని తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ గెలుపించుకోవాలన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కారుమూరి సునీల్ కుమార్, ఆళ్ల నానిలతో పాటు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిధిలోని అన్ని అసెంబ్లీ స్థానాల్లోని అభ్యర్థుల గెలుపునకు దళిత సేన పని చేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో ఏలూరు ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్‌బాబు, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్ గురునాథ్, దళిత సేన రాష్ట్ర మహిళా కార్యదర్శి బేతాళ జయసుధ, ఏలూరు నగర అధ్యక్షుడు గుంటూరు నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడు వెంకట్రావు, మహిళా అధ్యక్షురాలు సువార్త, పలువురు దళిత సేన మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	24	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	20	చిక్కుడు కాయలు	94
వంకాయలు (కాంతులు)	28	చామదుంపలు	48
వంకాయలు (తెలుపు)	24	ములక్కాడలు	04-06
బెండకాయలు	24	కంద	64
పచ్చిమిర్చి	50	బీట్‌రూట్	40
కాకర కాయలు	30	కీరా దోస	34
బీరకాయలు	34	ఫ్రెంచ్‌బీన్స్	160
బీరకాయలు (పందిరి)	46	అల్లం	170
క్యాబేజీ	34	కొత్తిమీర (కట్ట)	25
క్యారెట్	36-48	పాలకూర	12
దొండకాయలు	30	చుక్కకూర	12
బంగాళదుంపలు	32	తోటకూర	10
ఉల్లిపాయలు	25	గోంగూర	07
గోరుచిక్కుడు	40	పుదీనా	05
దోసకాయలు	18	బఠాణీ	--
ఆనబకాయ (1)	15-20	క్యాప్సికమ్	70
పొట్లకాయ(1)	15-20	చిలకడదుంప	38

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.00	30
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.30	41
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	29
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	34

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	26
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.15	4822	33
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	34
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	23
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	20.30	4800	29
ఏలూరు -బీహెచ్ఈఎల్	20.15	4802	26
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	37
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	20
ఏలూరు -తిరుపతి	16.00	4830	34

సీఎం జగన్‌తోనే ప్రజా సంక్షేమం


దొండపాడులో ప్రచారం చేస్తున్న అబ్బయ్యచౌదరి


అబ్బయ్యచౌదరిపై పూలచల్లుతున్న వృద్ధురాలు

ఏలూరు రూరల్ : దొండపాడులో దెందులూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అభ్యర్థి కొఠారు అబ్బయ్య చౌదరి ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. ఐదేళ్లలో పూర్తి చేసిన రోడ్లు, డ్రెయినేజీ, తాగునీటి సరఫరా అభివృద్ధి పనులను వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేశారని చెప్పారు. మరోసారి జగన్‌ను సీఎంగా చేయాలని కోరారు. మహిళలు, వృద్ధులు అబ్బయ్య చౌదరిపై పూలుచల్లి స్వాగతం పలికారు. అభివృద్ధిని గెలిపిస్తామని వారు ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

వైఎస్సార్ సీపీలోకి టీడీపీ, జనసేన కార్యకర్తలు


టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన కార్యకర్తలతో ఎమ్మెల్యే నాని, మేయర్ నూర్జహాన్


టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన కార్యకర్తలతో నాని

ఏలూరు టౌన్: ఏలూరు నగరంలో వైఎస్సార్‌సీపీలో జోష్ పెరిగింది. టీడీపీ, జనసేన కూటమితో విసుగెత్తిన కార్యకర్తలు ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు. చంద్రబాబు కూటమి మేనిఫెస్టోలోని అంశాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్న నేపథ్యంలో టీడీపీ, జనసేన కార్యకర్తలు వైఎస్సార్ సీపీ వైపు మొగ్గు చూపుతున్నారు. ఏలూరు శ్రీరామ్‌నగర్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరగా, వారందరికీ నాని కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. ఏలూరు వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ఉపాధ్యక్షుడు మునిశెట్టి సాయికుమార్ ఆధ్వర్యంలో శనివారపుపేట, తంగెళ్లమూడి ప్రాంతానికి చెందిన టీడీపీ, జనసేన కార్యకర్తలు 100 మంది, 29వ డివిజన్ కార్పొరేటర్ ఉచ్చుల సుజిత, పార్టీ నాయకులు ఉచ్చుల సన్నీ, యలమర్తి సతీష్, పెద్ది రవణమ్మ ఆధ్వర్యంలో 100 మంది వైఎస్సార్ సీపీలో చేరారు. రాబోయేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే అని, ఎగిరేది వైఎస్సార్ సీపీ జెండానే అని ఎమ్మెల్యే నాని అన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని పార్టీలో చేరిన వారిని కోరారు.